# అడల్ట్స్ ఓన్లీ కథ



# మొదటి ప్రేమలేఖ

''ఆషాఢ తొలిదివశం నుంచీ ప్రారంభమైన నీవులేని ఈ ఒంటరి అవస్థ గమనించైనా, ఆత్మీయపూర్వకంగా ఓ లేఖ రాయకూడదా, ప్రియసఖీ? ఆకాశకాయితంపై నక్షత్రాల అక్షరాలతో జాబిలి జాబులు రాసే చంద్రముఖీ... నీ ప్రేమలేఖ అందేదెప్పుడో? నా మనసు సేదతీరేదెపుడో? నిన్న మొన్నటివరకూ మనమధ్యనే తిరిగిన 'అమృతం కురిసిన రాత్రి'లోని తిలక్ 'పోస్ట్‌మాన్' ఎక్కడకు తప్పిపోయాడో? ప్చ్! నీ అమృతాక్షరాలకోసం ఎంతగానో ఎదురుచూస్తున్నాను. అహరహం ఈ విరహంతో కాగి, వేగిపోతున్న నన్ను కరుణించి, కాపాడే ఒకే ఒక్క దిక్కు నీవని తలచి, పిలిచి, పిలిచి అలసి సొమ్మసిల్లిపోతున్నాను. దయచేసి, చంద్రలేఖా, రాయవా ఓ లేఖా! నీ ఉత్తరం కోసం ఎన్నో నిరీక్షణాలు గడుపుతున్నాను. మెల్లమెల్లగా అదృశ్యమవుతున్న ఆ 'మధ్యాహ్నపు అతిథి' నా ఇంటి గడప తొక్కేలా చేయవూ?'' ఉత్తరం రాసి కవరులో పెట్టి స్టాంపులంటిస్తున్న తేజా అనుకున్నాడు-స్టాంపు వెనకున్నది ఒట్టి జిగురుకాదు, హృదయాలను తెలిపే 'గుండెకింద తడి' అని.

ఇంటికొస్తే ఆమెలేని శూన్యం వెక్కిరిస్తోంది. ఆమె నడయాడిన ఆ ఇంట్లోని ప్రతి గదిలోనూ ఆమె విడిచివెళ్లిన అడుగుల ముద్రలు అతడిని నిలువనీయకుండా చేస్తున్నాయి. పెళ్లిచూపులు మొదలు, ఆమె అతడి జీవితంలోకి ప్రవేశించిన తొలిక్షణంనుంచీ ప్రతి చిన్ని సంఘటన అతడి మెదడును తొలిచేస్తూ తెగ ఇబ్బంది పెడుతోంది. ఒక్కొక్క జ్ఞాపకం అతడి ప్రాణవేణువూదే ఊపిరి.

★ ★ ★


''పేరు''

మౌనం.

''చెప్పండి''

రవ్వంత భయం. వెంటనే, కాటుక కళ్లింతలు చేసుకుని అటూ ఇటూ చూసింది పెళ్లికూతురు. ఆదుకునేవారెవరూ లేరా? అన్న ఆశతో.

''మీ పెద్దాళ్లు మీకు మంచి పేరు పెట్టలేదేమో? అందుకే తటపటాయిస్తున్నారు పేరు చెప్పేందుకు. పాపం, అపరంజిబొమ్మకు పొరపాటున అప్పలమ్మని పేరు పెట్టుంటారు'' పెళ్లికొడుకు పెదవుల మీద విరిసింది చిన్న నవ్వు. అతడి కొంటెతనాన్ని ఏవిధంగా ఎదుర్కోవాలో, ఏం సమాధానం చెప్పాలో తెలీని స్థితిలో కించిత్ కోపం ఆవహించగా ఆమె బుగ్గల్లో కొలువుతీరాయి ఎర్రెర్రని సిగ్గుల ముగ్గులు. వాటినలా చూస్తున్న కొద్దీ చూడముచ్చటనిపిస్తోంది పెళ్లికొడుకుకి. బుంగమూతి అందాలను మరింతగా ఆటపట్టించాలనుకున్నాడో, ఏమో - ''పాపం, మాటలు రావేమో'' అన్నాడతడు.



చటుక్కున తలెత్తి చూసిన చూపుల్లో బదులు చెప్పలేని నిస్సహాయత.

''వయసొచ్చిన ఆడపిల్లకి పెళ్లిచూపులు పాఠం చదవని పరీక్షలట.'' పెళ్లికూతురికెక్కడో చదివింది గుర్తొచ్చిందప్పటికప్పుడు. ఆమె పడుతున్న ఇబ్బందిని ఏమాత్రం ఖాతరుచేయని పెళ్లికొడుకు మళ్లీ అన్నాడంతలోనే- ''నా పేరు నరసయ్యండి.. కాలేజీలో అందరూ ఏడ్పిస్తారని నరేష్‌గా మార్చేసుకున్నాను. ఇప్పుడు

పి.వి.డి.ఎస్. ప్రకాష్

''చెప్పండి, మీ పేరు''

''చెప్పమ్మా! అబ్బాయి అంతగా అడుగుతుంటే చెప్పకపోతే, మాటలు రావనుకోగలడు'' అయిదు నిముషాలుగా ఈ తంతు చూస్తున్న పెళ్లికూతురు బామ్మ మాటలవి.

''ఇప్పుడు కొత్తగా అనుకోవడమేమిటి? ఎప్పుడో అనుకున్నాను''

''పేరు చెప్పడానికంత రాద్ధాంతం దేనికో? అంతమొండిపట్టు పనికిరాదమ్మా. ఇలాగేనా పిల్లల్ని పెంచారనుకోగలరు'' కాస్త కోపంగా అంది పిల్ల తల్లి.

''ఊరుకోరా! అసలే, బిడియపడుతుంటే ఎందుకలా ఏడ్పిస్తావ్?'' పెళ్లికొడుకుతల్లి సర్దిచెప్పబోయింది.

''సరే, ఏం చేస్తాం? ఇష్టమైన అమ్మాయి మూగదైనా సరే భరించక తప్పదు కదా! అందాలరాణికి అంత లోపమిచ్చిన దేవుడిని తిట్టుకుంటూనే నూరేళ్ళ జీవితం గడిపేస్తాను. ఈ జన్మ ఇలా గడిచినా, వచ్చే జన్మలోనైనా ఈ పిల్లకు మాటలిచ్చి మళ్లీ నా జంటగానే పుట్టించు తండ్రీ అని వేడుకుంటాను. ఆ మేరకు ఆ భగవంతుడిని మెప్పించేందుకు పూజలు చేస్తాను''

మళ్లీ ఒకసారి తలెత్తి చూసింది పెళ్లికూతురు.

'ఈ ఇన్విజిలేటరెవరో దయాసముద్రుడు. పరీక్ష రాయకుండానే మంచిమార్కులతో పాస్ చేసేస్తున్నాడు' మనసుని దోచేసే ముగ్ధమోహనత్వాన్ని ఆమెలో పరికించాడు పెళ్లికొడుకు.

''ఒరేయ్, అన్నాయ్! అంత బాధపడక్కర్లేదురా. ఏ వానాకాలం చదువో చదివించే ఉంటారు ఆ పిల్ల తల్లిదండ్రులు. ఓ కాయితం మీద ఆ పేరేదో రాసిమ్మను. పెళ్లయేదాకా, ఆటోగ్రాఫ్‌లా పడుంటుంది'' పెళ్లికొడుకు చెల్లెలి సలహా.

''బాగుందే.. నీ సూచన. అలాగైనా చేయమను. అప్పలమ్మగారి ఆటోగ్రాఫ్ తీసుకున్నట్లు గిన్నీస్‌బుక్‌లో కాకున్నా ఏ పిన్నీస్ బుక్‌లోనైనా ఎక్కుతాను'' అన్నాడతడు హుషారుగా.

''అమ్మా.. ఆ పనేదో తొందరగా చేసెయ్ తల్లీ! ఈ సాధింపు తప్పుతుంది'' అంటూనే ఆఘమేఘాల మీద వెళ్లి ఓ తెల్లకాగితం కలం తెచ్చిచ్చాడు పెళ్లికూతురి తమ్ముడు.

వణుకుతున్న చేతులతోనే పెళ్లికూతురు తన పేరు రాసింది. ఒక్కో అక్షరంగా ఆ పేరుని రాసినప్పుడే సొంతం చదివేసిన పెళ్లికొడుకు గుండెలో కుండపోతగా వెన్నెలవాన కురిసిన అనుభవంతో ఉక్కిరిబిక్కిరయ్యాడు.

''చంద్రలేఖ'' అతడి పెదవులు తన్మయంగా పలికాయి.

''బాగుందా?'' కళ్లతోనే మౌనంగా ఆమె అడగడం, అతడు అంతే మౌనంగా కనుసైగల ద్వారా సమాధానమివ్వడం... ఎవరూ గమనించలేదు.

## పేరు తెస్తుందా?

**ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలోనే తనకంటూ ఓ గుర్తింపుని తెచ్చుకున్న శ్రీయ ఇప్పుడు ఇంచుమించు అందరి హీరోలతో కలసి నటిస్తోంది. రాజాతో కలిసి ఈమె నటించిన 'మొగుడు పెళ్లాం ఓ దొంగోడు' చిత్రం ఇప్పుడు జనం ముందుకి రాబోతోంది. తక్కువ ప్రింట్లతో విడుదలవుతున్న ఈ చిత్రం జనాన్ని ఎలా మెప్పిస్తుందో చూడాలి మరి! పాత చిత్రాలతో పోలిస్తే ఈ చిత్రంలో శ్రీయ ఎంతో అందంగా ఉంటుందంటున్నారు. చూద్దాం! శ్రీయ అదృష్టం ఎలా ఉంటుందో!**



''కాబోయే బావగారూ! మీరు ఓ 'ఆటోగ్రాఫ్' ఇలా పడేయండి. పెళ్ళయేదాకా మా దగ్గరుంటుంది'' అంటూ పెళ్లికూతురి తమ్ముడు కలం, కాయితం పుచ్చుకుని అతడి వెంటపడ్డాడు.

''వద్దురా, అన్నాయ్!'' అంటూ చెల్లెలు వారిస్తున్నా వినకుండా, తన పేరు రాస్తున్నాడతడు. ఆఖరి అక్షరం రాయడం పూర్తయ్యేసరికి జోరుగా వీస్తున్న ఫ్యాన్‌గాలి తాకిడితో ఆ కాయితం కాస్త ఎగిరెగిరి పెళ్లికూతురి ముందు పడింది.

''సూర్యతేజ''

ఆ నాలుగక్షరాలూ ఆమెనెంతగానో అలరింపచేసాయి.

''ఏదేదీ.. చూడనీ!'' అంటూ ప్రతి ఒక్కరూ ఆ కాయితాన్ని తీసుకుని చూడ్డం ప్రారంభించారు.

''చంద్రలేఖ, సూర్యతేజ... పేర్లెంత బాగా కలిసాయో?'' ప్రశంసల వర్షం కురిసింది.

''ఒక్క పేర్లే కాదు, 'మేడ్ ఫర్ ఈచ్ అదర్'లా ఉన్నారిద్దరూ'' ఎవరో అన్నారు. ఆ కాయితం తన దగ్గరకు రాగానే ఆప్యాయంగా దాన్ని ఆమె కందించాడు. మొదటిసారి ప్రేమలేఖ అందుకున్న ముగ్ధమనోహరిలా ఆ కాగితాన్ని చటుక్కున అందుకుని గుప్పిట్లో దాచుకుంది చంద్రలేఖ.


''చూసారా! ఒకరంటే ఒకరికి ఎంతిష్టమో? కాగితం మీద జంటగా రాసుకున్న పేర్లనే సొంతం చేసుకునేందుకు ఇష్టపడుతున్నారు. ఇంకెందుకాలస్యం? ఇక, శుభలేఖల్లోనే వీరిద్దరి పేర్లుచూడాలి. ఆ ఏర్పాట్లేవో చేసేస్తే బాగుంటుంది'' చంద్రలేఖ బామ్మ అంటోంది.

''తర్వాత ఏ గొడవలూ రాకుండా కట్నకానుకల గురించి ఓ మాటనుకుంటే మరీ మంచిది'' మధ్యవర్తి జోక్యం చేసుకుంటూ అన్నాడా మాటల్ని.

''అయ్యో, మీకు తెలీదా! చందు ఫోటో చూసిన వెంటనే చేసుకుంటే ఈ అమ్మాయినే చేసుకుంటాను. లేకుంటే ఆజన్మబ్రహ్మచారిగానైనా ఉండిపోతానంటూ ఉడుంపట్టు పట్టాడమ్మా మా తేజా. కట్నకానుకలంటారా.. అవంటే గిట్టనే గిట్టదు. ఆ విషయాలెత్తితే అంతెత్తు లేస్తాడు. లాంఛనాలు, ఇచ్చిపుచ్చుకోడాలంటూ మీనమేషాలు లెక్కపెట్టకుండా మంచి ముహూర్తం చూసి ఇద్ద

రినీ గదిలో తోసేయడమే తరువాయి'' తేజ తల్లి అనగానే అందరూ చప్పట్లతో తేజాని అభినందించారు.

''ప్రతి బాంధవ్యం ఆర్థికబంధంగా మారిపోతున్న ఈ రోజుల్లో ఇలాంటివా రుంటారా?'' అన్నట్లు మెచ్చుకోలుగా చూసింది చంద్రలేఖ, తేజావంక. ఆ తర్వాత అరుణాధరాలను కదిలీ్చ కదల్చ కుండా, కేవలం అతడికి మాత్రమే విన్పించే ట్టుగా 'థాంక్స్' చెప్పిందామె. మౌనంగా అభివ్యక్తీకరించిన ఆ సందేశాన్నెంతో అభి మానంగా స్వీకరించాడు తేజ. నిజానికి, మనసులో భావాన్ని ఎదుటివారికి తెలియచేయా లంటే భాష సాయం తీసుకోనవసరం లేదేమో? ఓ చూపు, ఓ సైగ, ఓ చిర్నవ్వు..హృదయానికి అచ్చ మైన అనువాదాలు. అంతవరకూ తన గుప్పిట్లోనే భద్రంగా ఉంచిన జంటపేర్ల కాయితాన్ని తనివితీరా చూసిందొక్కసారి చంద్రలేఖ. అతడు స్వయంగా రాసిన అక్షరాలు ఏ స్వప్నలోకాల సౌందర్యాలనో ఆవి ష్కరిస్తున్న అనుభూతి. తానందుకున్న మొదటి ప్రేమలేఖలాంటి అత్యంత ఇష్టమైన ఆ కాయితాన్ని అతి భద్రంగా దాచాలని ఆమె భావించింది. ఓ మంచి రహస్య స్థావరం కోసం ఎంతగానో ఆలోచించింది. దాంతో ఓ ఐడియా స్ఫురించిందామెకి. తననెవరూ




చూడడం లేదని నిర్ధారించుకున్న తర్వాత ఎంతో ఇష్ట మైన ఆ కాయితాన్ని తీసి బాంక్‌లాకర్‌లో దాచినంత భద్రంగా ఆ ప్రదేశంలో దాచింది. అలా, ఆ కాగితాన్ని దాచడాన్ని ఓ రెండు కళ్లు నిశితంగా చూస్తున్న విషయం చంద్రలేఖ అసలు గమనించలేదు.

ఓ నెల్లాళ్లలో పెళ్లి బాజాలు మోగడం, అక్షింతలు తలపై జలజలారాలడం, ఆ ఇద్దరూ జంటకావడం- వరుస సంఘటనలు ఇట్టే జరిగిపోయాయి.

ఆరోజు వారిద్దరి జీవితాల్లో తేనె వెన్నెల కురిసే రోజు. గదంతా అగరుధూపాల పరిమళాలలో నిండి పోతే, మదినిండా ప్రియసఖుడి తలపులతో పరశాలొ లుకుతోంది చంద్రలేఖ. అతడూ అంతే. ఆమె రాక కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నాడు.

నవవధువుగా అలంకారం చేస్తున్నా, పురోహితుడి వేదమంత్రాల ఘోష వింటున్నా ఆలస్యం భరించలేకపోతోంది చంద్రలేఖ.

'ఎలాగో, మా ఇద్దరి పెళ్లయిపో యింది. మనసెరిగి, మనువాడిన ప్రియవల్ల భుడు చెంతకు చేరాలంటే ఇంకా ఇన్ని తంతులా? నే భరించలేను. నన్నొదిలే యండి. నే వెళ్లిపోతానతడి దగ్గరికి..' అని ఎలుగెత్తి చెప్పాలనిపించిందామెకు. ఇన్ని సంవత్సరాలు పెంచి పోషించిన తల్లిదం డ్రుల మీదకన్నా కొన్ని గంటల క్రితం తాళికట్టిన భర్తంటే ఎందుకింత ఇష్టం? అని తనని తాను ప్రశ్నిం చుకున్నా, సరైన సమాధానం దొరకడంలేదామెకు.

పదిమంది మహిళలు వెంటరాగా చంద్రలేఖ శోభనం గదివరకు వచ్చింది. ఇక, కొన్ని గంటల్లో వారిద్దరి నడుమా ఏ తంతు జరుగుతుందో, ప్రత్య క్షంగా చూసే అవకాశం లేకున్నా, అన్నీ తెలిసిన ఆడవా ళ్లంతా ముసిముసినవ్వులు రువ్వుతూనే, ''పాపం, ఆ మగాడిని కాస్త బతకనీవే..ఈ ఒక్కరాత్రే కాదు, మరెన్నో రాత్రులున్నాయి కలిసి ముద్దూమురిపాలు పంచుకునేందుకు'' అంటూ ఆటపట్టిస్తుంటే, చంద్రలేఖ బుగ్గలు అరుణిమ దాల్చాయి.



Stockist enquiries solicited all over A.P. Contact : Mr. Trilok (Sales Manager - A.P.) @ 040-55847147 / 57

గదిలోపలికి ఒక్క ఉదుటున తోసేసి పకపకా నవ్వుతూ వెళ్లిపోయారంతా. ఒక్కసారిగా ఆమె మేనంతా చెమటతో తడిసిపోయింది.

ఆమెతో వచ్చినవారంతా వెళ్లిపోయారని, సద్దుమణిగిన వాతావరణం బట్టి నిర్ధారించుకున్న తేజ తనలో చెలరేగుతున్న అలజడిని కాస్త పక్కకు పెట్టి మరీ ఆమెని చూసాడు.

తెల్లచీర, పాలగ్లాసుతో ఏ మహాకవులూ అక్షరాల్లోకి అనువదించలేని పొయెటిక్ ఎక్స్‌ప్రెషన్‌లా అనిపించింది.

ఇక, ఆమె సంగతో? ఇంతసేపూ ఇక్కడకు రావాలనే తపనపడినా, అడుగు ముందుకు కదపలేని నిస్సహాయత ఆమెని ఇబ్బందిపెడుతోంది. కళ్లెత్తి చూడాలనెంతగా తలచినా, సిగ్గు బరువుతో వాలిపోయిన కనురెప్పలు మాట వినడం లేదు.

అలా ఎంతసేపు ఒకర్నొకరు చూసుకున్నారో కాలానికే తెలియాలి.

తర్వాత లేచి, ఆమె చెంతకు చేరాడు తేజ. భుజం మీద చెయ్యేసాడు. నెమ్మదిగా నడిపించుకుంటూ మంచం వద్దకు చేరుకున్నాడు.

''కూర్చో''

ఆమె అలాగే నిల్చుంది.

''నువ్వలా నిల్చుంటే నా కాళ్లు నొప్పెడుతున్నాయి''

అంతే! ఆమె కూర్చుంది. తేజ ఆమె పక్కనే కూర్చున్నాడు. ఆమె మొహమాటంగా కాస్తపక్కకి జరిగింది. తేజ కూడా ఆమెని తాకేలా మరింత దగ్గరగా జరిగి అన్నాడిలా- ''చాలీ చాలని పెళ్లిపీటల మీద సర్దుక్కూర్చున్నవాళ్లం మనం. అంత ఇరుకైన పీటే ఎందుకు వేసారో నీకు తెలుసుకోవాలనుకుంటే నన్నడుగు..చెబుతాను. 'ధర్మేచ, అర్థేచా, మోక్షేచ, నాతిచరామి' అంటూ ఒట్టు పెట్టుకోవడమే కదా, పెళ్లంటే. ధర్మార్థకామమోక్షాల ఫలితాలను కలిసిపంచుకోవాలి. ఒకే కప్పుకింద నిండునూరేళ్ల పాటు సహజీవనం సాగించాల్సిన వాళ్లం. అలా, దూరం జరగకు''

తలూపింది.

''శభాష్, నువ్వు నచ్చావ్. మొదట నీ ఫోటో చూసాను. తర్వాత పెళ్లిచూపుల్లో నిన్ను చూసాను. ఫోటో చూసిందగ్గర్నుంచీ ఎపుడెపుడు నిన్ను ప్రత్యక్షంగా కలుసుకుంటానా అనీ తెగ ఆరాటపడిపోయాను. చివరికి కలిసాను. చిన్నప్పట్నుంచీ మొండివాడినని నాకో బిరుదు. ఆ మొండితనంతోనే ఎవరు కాదన్నా నిన్ను నాదాన్ని చేసుకోవాలని నిర్ణయించుకున్నాను. నీకు నేనచ్చానా?''

'నచ్చార'న్నట్లు మళ్లీ తలూపింది.

''చిన్నప్పుడు నీకసలు వసపోయలేదా మీవాళ్ళు. ప్రతీమాటకూ తలూపడమేకానీ మాటాడవు. పెళ్లిచూపుల్లోనూ అంతే!'' ఆ మాటలుంటున్నప్పుడ తడి కళ్లు వింతగా మెరిసాయి. అతడిని ఆమె ఆశ్చర్యంగా చూస్తోంది.

''మీకు తెలీదా, చల్లదనాలు వెదజల్లే వెన్నెల పదే పదే మాట్లాడుతుందా? పరిమళాలు పంచే మల్లిక గొంతు చించుకుంటుందా?'' ఎట్టకేలకు నోరు విప్పింది చంద్రలేఖ. తర్వాత తనే అంది- ''అసలు మాటలకందని భావాలు అర్థం చేసుకోవడంలోనే ఉందంతా. ఈవేళ కబుర్లతోనే కాలక్షేపం చేద్దామని తలచారా దొరవారు?''

ఆశ్చర్యపోతున్నాడు తేజ- ''ఎన్ని కావ్యాలు చదివావేం. నువ్వు..అంత చక్కగా భావవ్యక్తీకరణ చేస్తున్నావు. నిజంగా నమ్మలేకపోతున్నాను'' అన్నాడు. ఆమె బదులివ్వలేదు. చిన్నగా నవ్వి ఊరుకుంది. వెంటనే, తేజాకి ఇందాకటి విషయం గుర్తుకొచ్చింది. అంతే, వెంటనే అడిగేసాడు. ఏమాత్రం సంకోచించకుండా, ''ఏదీ ఎక్కడ దాచేసావ్?''

'ఏమిటు'న్నట్లు చూసింది చంద్రలేఖ.

''అదే..ఆరోజు దాచింది''

ఆమెకసలు గురుకురావడం లేదు. వెంటనే, తేజ ఆమెని తనవేపు తిప్పుకున్నాడు. మొదట విశాలమైన కళ్లలోతుల్లోకి తొంగి తొంగి చూసాడు. తర్వాత సంపెంగలాంటి నాసికని, అరుణారుణాల అధరాలను తనివితీరా వీక్షించాడు. ఆ తర్వాత కాస్తంత కిందకి చూపు సారించాడు. శంఖాకారపు మెడని చూసాడు. మెడచుట్టూ అల్లుకున్న సన్నని గొలుసును మరికాస్త అసూయతో పరికించాడు. ఆ తర్వాత, పైటకప్పేసిన పరువాలను నేత్రపర్వంగా చూసాడు. తర్వాత ఏమాత్రం సిగ్గు బిడియం లేకుండా ఇలా పైకే అనేసాడు. ''గులాబి అత్తరుతో తేనె చుక్కలను కలిపి మరీ ఆ బ్రహ్మదేముడు నిన్ను సృష్టించాడేమో? ఎంత పిచ్చెక్కిస్తున్నావే, చందూ!'' ఆ మాటలంటున్నప్పుడు అతడు తన పెదవులను తనే కసికసిగా కొరికేసాడు. దాంతో చప్పున నెత్తురు చిమ్మింది. కంగారుపడింది చంద్రలేఖ. అప్పటికప్పుడు ఏం చేయాలో? అర్థంకాక లిప్తపాటు అలాగే ఉండిపోయింది. వెంటనే చేయాల్సిన పని స్ఫురణకు రావడంతో చటుక్కున తనపైటకొంగును తీసి అతడిపెదవులను అద్దింది సుతారంగా.

''అరే! కొత్తకోక..రక్తంతో తడిసింది'' అన్నాడు తేజ.

''మరేం ఫర్వాలేదు'' అంది చంద్రలేఖ. అప్పుడన్పించింది. నిన్న మొన్నటివరకూ ఎవరికెవరో అయినా, కేవలం మూడుముళ్లు పడ్డంతో ఒకరిపైఒకరికి ఎంత అభిమానం? అతడి హృదయం పులకించిపోయింది.

## స్నేహాతిశయం

**తెలుగు సినిమాల్లో ఎప్పుడూ ఒకేరకం పాత్రలు బోర్ కొడతాయి. అందుకేనేమో ఆమె ఎప్పుడూ కొత్తదనంతో కూడిన పాత్రలకి ఓకే చెబుతోంది. నాగార్జున హీరోగా నటిస్తున్న కొత్త చిత్రం భక్తరామదాసులో స్నేహ నటిస్తోంది. ఇంతకుముందు ఈ చిత్రంలో నటించే అవకాశం వచ్చిన జ్యోతిక, కమలినీముఖర్జీలు నటించాల్సి ఉన్న ఇతర ప్రాజెక్టులు, కారణాల వల్ల వారు నో చెప్పడంతో ఇప్పుడీ పాత్ర స్నేహ అకౌంట్‌లోకి వచ్చి చేరింది. ఆమె తన అందంతో ఈ పాత్రకి ఎలాంటి పేరు తెస్తుందో వేచిచూద్దాం.**



''ఈ రకంగా సాంత్వన కలుగచేస్తావంటే పెదవులెన్నిసార్లయినా కొరికేసుకుంటానే..చందూ'' అన్నాడతడు. తర్వాత, ''ఇంతకీ అసలు సంగతి దాటేస్తున్నాను. ఏదీ, ఎక్కడ దాచావు?'' అంటూ ఆమె భుజాలను చుట్టుకున్న పైటను ఉన్నపళంగా జార్చేసాడు. ఒక్కసారిగా షాక్ తిన్నట్లయింది. అనుకోకుండా భర్త చేసిన పనికామె హతాశురాలైంది. అతడి చేతుల్లో చిక్కుకున్న పైటని లాక్కోబోయింది. అడ్డుకున్న తేజ అన్నాడిలా- ''జారే పైట జావళిపాడుతుంటే వింటున్న నన్ను డిస్టర్బ్ చేయకు''

ఆమె సిగ్గుతో కుంకుమ శిల్పంలా మారితే, మళ్లీ అన్నాడిలా- ''ఏ బాంకులాకర్లకూ లేని రక్షిత స్థలం నీ దగ్గరుందని ఆరోజే నాకు తెలిసింది. సూర్యుడు సైతం చొరబడలేని అత్యంత పటిష్టమైన ప్రాంతమది. ఇష్టమైనవన్నీ ఇలాంటిచోటులో దాచేస్తావని నాకప్పుడే తెలిసింది. నా పేరెంత అదృష్టం చేసుకుందో కదా! పెళ్లిచూపులనాడే ఆ సౌభాగ్యాన్ని అందించి నాపై నీ ప్రేమ ఎంతలా కుమ్మరించేసావే. చందూ! నువ్వంటే నాకింత ఇష్టమని కవి కాళిదాసైనా తన కథానాయిక చేత అంతకన్నా బాగా చెప్పించలేడు'' అంటూ తమకంగా ఆమెని మరింత దగ్గరగా తీసుకున్నాడు తేజ.

అతడు వదులుతున్న ఊపిరి వేడికి కరిగిపోతోంది చంద్రలేఖ. బ్రహ్మచారి జీవితాన్ని కరుణించేందుకు ఏతెంచిన దేవతలా తోచిందతడికి. ఆమెని రెండుచేతుల్తోనూ బలంగా నలిపేస్తూ, అందినచోటల్లా ఎంగిలి చుంబనాలు చేసేస్తూ, ఉక్కిరిబిక్కిరైపోతున్నాడు తేజ. అతడి చేష్టలకి చేష్టలుడిగి చూడ్డమే తప్ప వద్దని వారించలేని స్థితిలో ఉంది చంద్రలేఖ. ఆమె జడ నిండుగా పెట్టుకున్న గంపెడు పూలన్నీ రేకులైరాలి పక్కమీద సోలిపోతున్నాయి. ముంగురులు చెదిరాయి. కాటుకలు చెక్కిలంతా పాకాయి. నుదురంతా కుంకుమ పరుచుకుంది. అయినా, అతడు వదలడం లేదు. వణుకుతున్న ఆమె అధరాలలోని తేనె మధురిమను గ్రోలుతున్నాడు.

''పిచ్చెక్కుతోంది చందూ! ఇన్ని సినిమాలు చూసాను కానీ, ఏం చేయాలో, ఎలా చేయాలో అర్థం కాకుండా ఉంది'' అంటున్నాడు.

ఆమె నవ్వింది, పురుషుడిని చూసి ప్రకృతి నవ్వినట్లు.

అంతే! అతడిలో పౌరుషం జ్వలించింది. ఒక్కసారిగా విజృంభించాడు. మౌనంగానే అల్లరిపెట్టేస్తోంది చంద్రలేఖ. అతడిని అనుక్షణం అల్లరిపెడుతూ ఆటపట్టిస్తోంది. ఆ పోరు అలా ఎంతసేపు జరిగిందోకానీ, అతడు తన దైన శైలిలో అలిసి, సొలసి, ఆదమరచి నిదురలోకి జోగేసరికి తూరుపువాకిట్లో వెలుగుపూలు విచ్చుకున్నాయి.



అదంతా గుర్తొచ్చింది తేజాకి. ఆ ఒక్కరోజే కాదు అలాంటి మరెన్నో రోజులు తడారిన ఎడారిమదిలోకి వసంతాలెన్నింటినో పూయిస్తూ తేజ జీవితంలోకి విచ్చేసాయి. ఇంచుమించు ప్రతిరోజూ సినిమాలు, షికార్లతో కాలం పంచకళ్యాణిలా పరుగందుకుంటుంటే, గాలి కూడా చొరరాని వారిద్దరిమధ్యకు విలన్‌లా హుంకరించింది ఆషాఢం. తల్లి తన దగ్గరే ఉండడంతో, వీలుకాని పరిస్థితుల్లో ఆ ఎడబాటుని అంగీకరించక తప్పలేదు తేజాకి.

అప్పటికీ చెప్పాడు- ''చూడు, చందూ! ఫోన్‌లలో ఎంతసేపు మాట్లాడుకున్నా సంతృప్తిగా ఉండదు. కాబట్టి, ఈ దీనుడిపై దయతలచి కాస్తంత తీరిక చేసుకుని, రోజుకొక్క ఉత్తరం చొప్పున రాయి.''

అయినా ఆమె కనికరించలేదు. మైళ్లదూరంలో ఉన్న తన అర్ధభాగంపై తెగకోపం వస్తోంది తేజాకి. ఇంతలో ఫోన్ మోగింది.

''హలో, బాగున్నారా?'' అట్నుంచి శ్రీమతి గొంతు మృత్యుముఖంలో ఉన్నవాడికి అమృతం దొరికినంత సంబరంగా ఉంది తేజాకి.

''నా ఉత్తరం చదువుకున్నారా? ఎలా ఉంది? ఏమిటో, ఎన్నో చెప్పాలనుకున్నా, మీకొచ్చినంత భాష నాకు రాదు కదా! ఇది నేరాసిన తొలిప్రేమ లేఖ'' అంటోంది చంద్రలేఖ.

''ఏమిటి, నువ్వు నాకు ఉత్తరం రాసావా? ఎప్పుడూ?'' తేజ ప్రశ్న.

''ఇంకా అందలేదా?''

''రాలేదు, అడ్రస్ కరెక్ట్‌గా రాసావా?''

''పోదురూ, ఉత్తరం మీ అంత బాగా రాయలేకపోవచ్చు. చిరునామా కూడా తప్పురాస్తానని ఎలా అనుకున్నారండీ?'' తర్వాత ఆ కబురూ, ఈ కబురూ చెప్పి సెలవు తీసుకుంది చందు.

ఆ మర్నాటినుంచీ పోస్ట్‌మాన్ కోసం ఎదురుచూడడమే ముఖ్యకార్యక్రమంగా మారింది. మార్నింగ్ పోస్ట్ వేళకి ఠంఛనుగా పోస్టాఫీస్‌కి వెళ్లడం, పోస్ట్‌మాన్ కన్పించగానే చిర్నవ్వు చిందించడం మామూలైంది. ఈవినింగ్ పోస్ట్ సమయంలో ఆఫీసులో ఉంటాడు కాబట్టి, ఇంటికొచ్చీరాగానే, హౌస్‌ఓనర్‌ని కలిసి ఆ మాట, ఈమాటా చెప్పి చివరకు అప్పుడుగుతున్నవాడిలాగా ఫేస్ పెట్టి, లోగొంతుతో- ''నాకేమైనా లెటర్స్ వచ్చాయా?'' అని అడిగేవాడు. మొదట్లో, అత్యవసర లేఖకోసం అంతగా ఎదురుచూస్తున్నాడని తలచిన హౌస్ ఓనర్, ప్రతిరోజూ ఇదే ప్రశ్న తేజ వేస్తుండడంతో కాస్తంత ఇబ్బంది పడేవాడు. ఎక్కడ్నుంచి ఉత్తరాన్ని ఎదురుచూస్తున్నాడో తానే తెలుసుకుని, అక్కడ్నుంచి ఉత్తరం వచ్చేలా తనే ప్రయత్నించాలనుకునేవాడు. లేదా తనే ఏదో ఓ ఉత్తరం రాసి అతడికిచ్చేద్దామన్నంత ఆవేశం వచ్చేది. రోజూ ఉత్తరం రాయమని వేధిస్తున్నందుకు రాసేసినట్లు అబద్ధమాడిందేమోననే అనుమానం కూడా వచ్చింది తేజాకి. ఆ విషయం ఒకసారి ఆమె ఫోన్‌లో మాట్లాడుతుండగా, ఘాటుగా అడిగేసాడు. సాహిత్యంలో లేఖాసాహిత్యానికున్న ప్రత్యేకత గురించి ధారాళంగా మాట్లాడాడు. ''ఫోన్‌లో వ్యక్తీకరించిన భావాలు రికార్డుకావంటూనే, తర్వాత ఆ తీపిగురుతులను నెమరువేసుకోవాలనుకుంటే లేఖ లెంత సౌకర్యమో'' వివరించాడు. అంతటితో ఆగకుండా ''నేటి లేఖలు రేపటి చరిత్రకు ఆన

## తపన

**విజయం కోసం పడే తపన అంతా ఇంతా కాదు. ఏరంగంలోనైనా ఇది మామూలే. అటు తెలుగు, ఇటు హిందీ చిత్రాల్లో నటించి మంచి పేరు, నాలుగు డబ్బులు సంపాదించాలనుకున్న రిచా కోరిక అంతగా తీరినట్టు లేదు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా జనం ముందుకి రాబోతున్న 'రాంగ్‌నెంబర్' బాలీవుడ్ చిత్రం ద్వారా తన చిరకాలవాంఛ నెరవేరుతుందంటోంది. రాకేష్ బాపట్ హీరో అయిన ఈచిత్రంలో ప్రవీణ్ దబ్బాస్, రింకూఘోష్, యాష్‌టాంగ్ తదితరులు నటిస్తున్నారు. త్వరలో ఈమూవీ జనం ముందుకి రాబోతోంది.**

వాళ్లు'' అంటూ ముక్తాయింపు ఇచ్చాడు.

దాంతో చందు ఖస్సుమంది. ''మొగుడికి ఉత్తరం రాయకుండా రాసేనని చెప్పేంత చవటని కానం''టూ అలకపూనింది.

''ఏదో గుట్టుగా నాలుగ్గోడల నడుమ కాపురం చేసుకునేదాన్నని, లేఖాసాహిత్యం సృష్టించి చరిత్రపుటల్లో స్థానం సంపాదించుకొనే ఉద్దేశం తనకు లేదని'' ఘంటాపదంగా చెప్పింది. అంత ఘాటుగా ఆమె సమాధానమిచ్చేసరికి హడలిపోయిన తేజ ఆమె నిజంగా ఉత్తరం రాసిందనే నిర్ధారణకొచ్చి, తానే తొందరపడ్డట్టు తీర్మానించుకున్నాడు. అనవసరంగా తనని అనుమానించానని లెంపలు వేసుకున్నాడు. ఈ హడావుడిలో ఆషాఢమెప్పుడు వీడ్కోలు పుచ్చుకుని చల్లగా జారుకుందో గమనించలేదు. ఒకరోజు శ్రీమతి ఆకస్మికాగమనం మళ్లీ జీవితంలోకి ఆమనిని తోడ్కొనివచ్చింది.

★ ★ ★

''డాడీ! పోస్ట్‌మాన్ వచ్చాడు. నీకో ఉత్తరం వచ్చిందట. పెనాల్టీ కట్టాలిట రా!'' పదేళ్ల ప్రతిమ పరుగెత్తుకుంటూ వచ్చి ఆ వార్తనందించింది.

''పెనాల్టీయా?'' అడిగాడు ఇంటర్ చదువుతున్న సుధీర్.

''ఈ కాలంలో ఉత్తరాలు రాసేదెవరురా? ఆ రాసినవారికి తెలియదా. తగినన్ని స్టాంపులు అంటించాలని'' సణుక్కుంటోందామె.

''ఇప్పటికీ ఉత్తరాలకున్న మక్కువెంతో తెలుస్తోందా చారుమతీ'' అంటూనే, బయటకు వెళ్లాడతడు. శ్రీమతిని ఆటపట్టించాలన్పించినప్పుడల్లా ఇలా నానావిధాలుగా కొత్త కొత్త పేర్లతో ఆమెని సంబోధించడం అతడికి అలవాటే. తన పేరు కాకుండా, అలా మరో మారుపేరుతో అతడు పిలిచినప్పుడల్లా ఆమె బ్లడ్‌ప్రెషర్ మరింతగా పెరుగుతుంటుంది.

''చూడండ్రా, పిల్లలూ! పెళ్లయి ఇరవయ్యేళ్లయినా మీ నాన్న ఏమాత్రం మారలేదురా! ఎలా వేగానో ఇన్నాళ్ళూ నాకే ఆశ్చర్యమేస్తుంది. నా సహనాన్ని గుర్తించి ప్రభుత్వం జాతీయస్థాయిలో ఏ అవార్డయినా ఇచ్చి నన్ను సన్మానిస్తే ఎంత బాగుండునో?'' అంటోందామె.

''ఎప్పుడూ ఉండే గొడవే కదమ్మా! నాన్న సంగతి తెలిసిన నీవు సర్దుకుపోకుంటే ఎలా?'' సుధీర్ నచ్చచెబుతున్నాడు.

పోస్ట్‌మాన్ అందించిన ఉత్తరం చదువుతూ లోనికొచ్చిన అతడి పెదవులపై చిరుదరహాసం వెల్లివిరిసింది.

కాళిదాసు 'మేఘసందేశం' చదువుతున్నంత కుతూహలంగా అతడా ఉత్తరాన్ని చదువుతున్నాడు. అందులో తొలినాటి ప్రేమావేశం చాలా బలీయంగా ఉంది. భరించలేని ఓ విరహం అక్షరానువాదంతో కావ్యరూపం సంతరించుకున్నట్లుంది. తొలి తొలి యవ్వనాల సుమదళాల పరిమళాలను గుండెలో లోతుల్లోకి కుండపోతగా కుమ్మరిస్తున్న ఆ లేఖ నిన్న మొన్న రాసినదైతే కాదు. రెండు దశాబ్దాల పాటు సుదీర్ఘ ప్రయాణం చేసి రెక్కలు అలిసిపోగా అతడికి చేరువైంది. అందుకే ఆ ఉత్తరాన్ని పొత్తిళ్లలో చిన్నిపాపలా పదిలంగా చూసుకుంటున్నాడు.

''ఎక్కడ్నుంచండీ, ఆ ఉత్తరం? ఏ అజ్ఞాత ప్రేయసి రాసింది?''

''ఎదలోని ప్రేయసి, ఎదురుగా ఉన్న ప్రేయసే ఉత్తరం రాసింది. ఇది నా జాబిలి నాకు రాసిన తొలి జాబు. నేనందుకున్న మొదటి ప్రేమలేఖ'' అన్నాడతడు తమకంగా.

''ఎదిగిన పిల్లలున్నా ప్రేమపైత్యం తగ్గలేదు. బాగుంది సంబరం''

''నేనేం తప్పు చేస్తే కదా, భయపడడానికి. నా మనసుకి నచ్చినపిల్లే నాకు ఉత్తరం రాసింది'' చెప్పాడతడు.

'లేఖాసాహిత్యం చరిత్ర సృష్టిస్తుందనడానికి ఇంతకన్నా ఉదాహరణేం కావాలి? నా చంద్రలేఖ కూడా సుదీర్ఘప్రయాణం చేసి ఓ చరిత్ర సృష్టించింది. ఏ జర్నలిస్ట్‌కైనా ఇస్తే ఇంతకుమించిన వార్త ఉంటుందా? కానీ, తానా పని చేయడు. ఎందుకంటే ఈ ఉత్తరంలో తానెదురుచూసిన గుండె చప్పుడుంది' అనుకున్నాడతడు.

''ఆకాశ కాయితంపై నక్షత్రాల అక్షరాలతో జాబిలి జాబులు రాసే చంద్రముఖీ..నీ ప్రేమలేఖ అందేదెపుడో? నా మనసు సేదతీరేదెపుడో? ఈ గ్లోబల్ విలేజ్‌లో, ఈ సెల్ సంభాషణల ప్రవాహంలో, ఈమెయిల్ సందేశాల వెల్లువలో, సైబర్‌సైట్‌ల హడావుడిలో..పాపం, ఆ 'మేఘసందేశా'లేమయ్యాయో? ప్రేమాప్యాయతల్ని దూరతీరాల్నుండి మోసుకొచ్చి సాంత్వన చేకూర్చే పావురాలేమయ్యాయో? హంసారాయబారాలేమయ్యాయో? అంతెందుకు? నిన్నమొన్నటి వరకూ మనమధ్యనే తిరిగిన 'అమృతం కురిసిన రాత్రి'లోని తిలక్ 'పోస్ట్‌మాన్' ఎక్కడకు తప్పిపోయాడో? ఒకప్పుడు తలెత్తిన లక్ష సందేహాలకు ఇప్పుడు సమాధానం దొరికినట్లయింది. వేయి పావురాలు రెక్కలు టపటపలాడుస్తూ అతడి చుట్టూ ఎగురుతున్న అనుభూతి. హంసరాయబారాలను సంబరంగా ఆహ్వానిస్తున్న ఫీలింగ్. తిలక 'పోస్ట్‌మాన్' ఎక్కడికీ తప్పిపోలేదనే ఆనందం అంబరాన్నంటినంతగా అతడనుభవిస్తున్నాడు. ఆ 'మధ్యాహ్నం అతిథి' గడపతొక్కి ఇచ్చిన లేఖ అతడినెంతగానో ముగ్ధుడిని చేస్తోంది.

ఇంతకీ అతడెవరో, అతడికి ఆ ఉత్తరం రాసిన ఆ అజ్ఞాత ప్రేయసెవరో ఈపాటికి అర్థమయ్యే ఉంటుంది కదూ!

☆

## సోనాలీ ఆనందం

**సృష్టిలో ఎంతో మధురమైనది మాతృత్వం. సినిమాల్లో ఎన్నిసార్లు తల్లిగా నటించినా నిత్యజీవితంలో అది నిజమైనప్పుడు చాలా ఆనందంగా ఉంటుంది. ఇప్పుడు సోనాలీబెంద్రే తల్లయ్యాక తనకి చాలా ఆనందంగా ఉందంటోంది. ముంబైలోని బ్రీచ్‌కాండీ ఆస్పత్రిలో ఓ బాబుకి జన్మనిచ్చిన సోనాలీబెంద్రే పక్కనే భర్త గోల్డీబెహెల్ కూడా ఉండడం ఎంతో ఆనందాన్నిచ్చిందంటోంది. అన్నట్టు ఈ బాబుని చూడడానికి వచ్చిన మొదటి వ్యక్తి ఎవరో తెలుసా? అభిషేక్‌బచ్చన్.**

